అడల్ట్స్ ఓన్లీ కథ



# ప్రేమ పావురం పెళ్లి పంజరం

మాధవ్ విరహ వేదన భరించలేకపోతున్నట్లు చీటికీ మాటికీ గడియారం చూసుకుంటున్నాడు. నిట్టూర్పులు వొదులుతున్నాడు. తానున్న బవర్స్ (పొదరిల్లు)లోంచి బయటకు వెళ్లి ఆమెకోసం చూద్దామా అనుకుని లేవబోతూంటే- ఇటే వస్తూ కనిపించింది మాధవి. అతనికి ప్రాణం లేచి వచ్చింది. మాధవి- మై లవ్, మై వైఫ్... అని జపం చేస్తూనే- అలక నటించడం మొదలుపెట్టాడు.

ఆమె వొచ్చింది- అందమైన ముద్దబంతిలా.. అజంతా శిల్పంలా.. ఎల్లోరా చిత్రంలా.. ఎంతో అందంగా. వొస్తూనే..

''ఏయ్.. ఏమిదిటి? ఏమైంది?'' అతని ముక్కు పట్టుకుని ఊపింది.

''నువ్వు ఆలస్యం చేశావుగా.. నేనలిగాను'' గొణుగుతూనే చేతిని ఆమె మీదకి పోనిచ్చాడు.

''మొగుణ్ని కొట్టి మొగసాలకెక్కడమంటే యిదే. నాకేమో పదిహేడని చెప్పి నువ్వేమో పదమూడులో పవళిస్తావా! పైగా నన్నంటావా! నువ్విక్కడుంటావని ప్రేమ సెన్స్ చెప్పబట్టి కాని లేకపోతే మరెన్ని పొదరిళ్లు చూసుకుంటూ తిరిగేదాన్నో''

''నేను పదమూడనే చెప్పాను. నువ్వే ఫోన్‌లో సరిగా విని ఉండవు. నువ్వెంతకీ రాకపోవడంతో- మీ ఆయన సైంధవుడిలా సమయానికి కడ్డుపడ్డాడేమో అని భయపడ్డాను.''

''నువ్వు పదిహేడులో కనపడకపోతే- నేనూ అలాగే అనుమానించాను మీ ఆవిడ గురించి''

''మా ఆవిడ చాలా మంచిది'' అంటూనే అతనామె చుట్టూ చెయ్యి పోనిచ్చాడు.


''మా ఆయన మరింత మంచివాడు'' అని ఒక్కసారాగి ''ఆ పదిహేడో పొదరింట్లో.. విచిత్రం..'' అని ఆగిపోయింది.

''ఏమిటా విచిత్రం?'' అతనామెను దగ్గరగా తీసుకుని ఆమె జడని తన వేలికి చుట్టుకుంటూ అడిగాడు.

''దట్టంగా పెరిగిన రెండు లతలు. ఎంత చిత్రంగా పెనవేసుకున్నాయంటే.. నేను చెప్పలేను బాబూ.. సిగ్గేస్తొంది'' అంటూ కళ్లు మూసేసుకుంది అతని చేతులతో.

''పదిహేడులో కదూ? చూబిద్దువుగానిలే. ఇప్పుడీ పదమూడులో విశేషం చూడు'' అంటూ ఆమెను కౌగిలిలోంచి వదలకుండానే అటు తిప్పాడు. ఆమె కూడా అతని కౌగిలి నుంచి విడడానికి ప్రయత్నించలేదు.

పొదరింటికి గోడల స్థానంలోనూ పైకప్పుగానూ కూడా లతలూ, తీగెలే. వాటికి పువ్వులు నేలమీద లాన్. మధ్య మధ్య చిన్న పూల మొక్కలూ.. తీగెలూ.. ద్వారమూ లతలతోనే.



రాజా

ఆ గోడకి అటు నుంచొకటీ, యిటునుంచొకటీ పాకిన లతలు. వాటి చివర్లలో ఒక్కొక్క పూవు. ఆ రెండు పూలూ ఒకదానికొకటి ముద్దు పెట్టుకుంటున్నాయి.

అచ్చంగా స్త్రీ, పురుషులలాగే.

మాధవి వీటి వంక ఆశ్చర్యంగా చూస్తూంటే.. అతనామె బుగ్గలమీద- 'ప్చ్..ప్చ్..' గట్టిగా..గాఢంగా.

ఆమె సిగ్గుపడి...ముద్దు విడిపించుకుని ''ఏంటి అల్లరి?'' ప్రేమగా కసిరింది.

''నేనేం చేశానూ?'' అమాయకంగా పెట్టాడు ముఖం.

''నంగనాచి! నీ బుగ్గలు నీ నేరాన్ని స్పష్టంగా చూబించడం లేదూ? బుకాయిస్తావేం?''

''అదా! నేరం నాది కాదు''

''నీ బుగ్గలదా?''

''ఆ పూలు అలా ఒకదాన్నొకటి ముద్దుపెట్టుకుంటూ మురిపిస్తూంటే- ప్రకృతి మనని కూడా అలా చేయమంటోందనిపించి- అనుకరించాను. అనుసరించాను.''

''గొప్పపని చేశావు! పదిహేడో నంబరు పొదరింటిలో చూసే యిలాగే అనుకరిస్తానంటావు కాబోలు. నీ సంగతి నాకు తెలియదూ? నువ్వు సామాన్యుడివి కాదు. వొట్టి పెంకివీ, రౌడీవీ. తిన్నగా ఉండవు'' అటు తిరిగి నవ్వుకుందామె.

''తిన్నగా ఉంటాను, ఒట్టు'' అంటూ అతనామె గుండెల మీద చెయ్యి వేశాడు.

''ఒట్టెవరూ అక్కడ వెయ్యరు''

''ప్రేమ వొట్టు అక్కడే వెయ్యాలేమో అని..''

ఆమె నవ్వింది. అతను వొంగుని రత్నాలేరినట్లు నటించాడు.

''మగాడివి, రత్నాలేం చేసుకుంటావు?''

''నా ప్రియురాలికి రత్నాలహారం లంచమిచ్చి..పదిహేడో నంబరు పొదరింటికి పదమంటాను'' అంటూ ఆమె గుండెల్లో తల పెట్టాడు బతిమాలుతున్నట్లు.

అతనక్కడ ఏం చేశాడో ఆమె కిల కిల నవ్వకుండా ఆపుకోలేకపోయింది.

''పోకిరీ! పద'' అంది అతని బుగ్గలు సాగదీసి.

వీళ్లు వెళ్లేసరికే పొదిర్లు ఖాళీగానే ఉంది. లోపల..లతలు- ఒక స్త్రీ, పురుషుడూ గాఢంగా కౌగలించుకుని, పెదవులు కలిపి ముద్దుపెట్టుకుంటున్నట్లున్నాయి. శిల్పమంత స్పష్టంగా ఉంది టోపియరీ. ''ఆ లతాకళాకారుడి నెంతయినా అభినందించాలి. ఆర్టిస్టుకి మంచి టేస్టుంది. లతల ఆకృతిలో ఎంత స్పష్టత! సౌందర్యం'' అంటూనే మాధవ్ ఆమెని తమకంగా కౌగలించుకున్నాడు. మాధవి కాదనలేదు సరికదా, తాను కూడా స్పర్శ కోసం తపించిపోతున్నట్లు తనూ అతన్ని అంత గాఢంగానూ కౌగలించుకుంది. అతను కౌగిలితో ఆగక ముందుకి పోబోతూంటే-

## ఒకరికి ఒకరై..

**తారల విహారం ఒక్కోసారి సినిమాలకే పరిమితం కాదు. ఎలాంటి వర్క్ టెన్షన్లు లేకుండా హాయిగా తమ లైఫ్‌ని ఎంజాయ్ చేస్తుంటారు కొందరు. ఇప్పుడు మేడ్ ఫర్ ఈచ్ అదర్ జంట షాహీద్‌కపూర్, కరీనాకపూర్ గురించే చెప్పుకునేది. మొన్నామధ్య ఈ జంట ఓ రెస్టారెంట్‌లో కూర్చుని హాయిగా భోంచేశారట. అంతేకాదు గంటల కొద్దీ కబుర్లాడుకుని మరీ రెస్టారెంట్‌ని విడిచి వెళ్లిపోయారట. ఇద్దరి కిష్టమైన వంటకాల్ని ఒకరికొకరు తినిపించుకుని ఉంటారేమో! ఎవరికి తెలుసు.**




''మీరు ఆ లతాశిల్పాన్ననుసరిస్తారు కాబోలు. ప్రకృతిని అనుకరిస్తారు కాబోలు. కానీ- ఆగండి. ఎవరేనా చూస్తే బాగుండదు'' మాటలు అలా చెబుతూ కళ్లతో మాత్రం ఆగొద్దు సుమా అని కవ్వించింది. అది గ్రహించలేని ఆ రసికుడు కాదు మాధవ్.

పొదరింటికి ద్వారంలా వెదురుబద్దల మీద లతలు పాకించి అమర్చిన గేటుని మూసేశాడు.

నేలమీద మెత్తని పచ్చిక..వొత్తుగా..గడ్డిపూలు.. సువాసనలు..వట్టివేళ్ళ పరిమళాలు..చల్లదనం..ఆ మిధున శిల్పం, లతా శిల్పం..వీరిని ఉత్సాహపరుస్తూంది. ఆ పొదరిల్లు వారికి శృంగార లోగిలీ, మన్మథ తల్పమూ, రతి వాకిలీ, మదనశయ్యలా కనిపించింది.

''ఆపాటి గేటుకే ఆగుతారా వొచ్చేవాళ్లు?'' అడిగిందామె.

''ఆగుతారు. అసలు యిటుకేసే చూడరు. నీకీ స్పాట్ గురించి తెలియదు. ఇక్కడొక అలిఖిత రాజ్యాంగముంది. చాలా చిత్రంగా ఉంటుంది.''

''ఏమిటో అంత చిత్రం?''

''నా వొళ్ళో బజ్జో. చెబుతాను. అన్నట్లు..అది చెప్పేవారూ, వినేవారూ కూడా ఒక నియమం పాటించాలి సుమా'' అన్నాడు ఊరిస్తున్నట్లు.

''ఏమిటా నియమం?''

''చెప్పేవారు వినేవారూ కూడా బర్త్ డే సూట్ లోనే... అంటే పుట్టినప్పటిలా..వొంటి మీద మరేమీ లేకుండా ఉండాలి''

''ఛీ! పాడు..వొట్టి పోకిరీ..ఇలాంటి వాడితో ఎలా వేగడం?'' అందంగా విసుక్కుంది.

''తప్పదు మరి. దక్షిణ భారతదేశంలో కొన్ని దేవాలయాలలో..దేవుణ్ని చూడాలంటే నడుముపైన అనాచ్ఛాదితంగా ఉండాలి. కొన్ని ఆలయాలలో.. దూరి వెళ్లాలి. ఇక్కడ యీ నిబంధన..నన్ను అనుసరించు''

''చటుక్కున ఎవరూ రారు కదా?'' ధృవ పరుచుకుంటున్నట్లు మళ్లీ అడిగింది.

''రారు. ఎందుకండీ..ఇది కొండ మీద అడివి. అడవులలో ఒక ఏర్పాటూ, అవగాహనా ఉంటాయి'' సీరియస్‌గా ముఖం పెట్టాడు.

''ఏమిటో ఆ అవగాహన?''

''గిరిజనులుండే చిన్న గుడిసె కదా. మరుగు దొరకదు. అంచేత వీరు సుఖపడాలన్నా కుదరదు. కనక వీళ్లు ఆడవిలోనే ఆనందం పొందాలి. అడవిలో- ఏ బాటకేనా అడ్డంగా అప్పుడే నరకబడిన కొమ్మ పడుందనుకో..దాని అర్థం- సమీపంలో స్త్రీ, పురుషులు సుఖిస్తున్నారని అటు వేపు యితరులు రావొద్దని. ఆ సూచనని ఎవరూ అతిక్రమించరు. ఇదీ అడివే. ఇక్కడ పొదరింటి తలుపు మూసి ఉందంటే..లోనికి

రాకూడదని. ఇక్కడికొచ్చేవారు పట్నవాసులయినా ఆ నియమం ఉల్లంఘించరు. కనక నీకేమీ భయం లేదు.''

అతని మాటలలో లీనమైపోయిన ఆమె అప్పటికి తనని తాను చూసుకుని, బోలెడంత సిగ్గుపడిపోతూ ''అమ్మదొంగా! ఎంతకయినా తగుదువు'' అంటూ తన నగ్న దేహాన్ని అతని శరీరంతోనే కప్పుకుంది. అప్పటికే అతనామె సౌందర్యారాధనలో మునిగిపోయాడు. ఒత్తయిన మెత్తని పచ్చిక పరుపుమీద..గడ్డిపూల సన్నని పరిమళాలతో..దివ్యమైన అనుభవం. వాళ్లిద్దరికీ అక్కడ కాలం కమ్మగా స్తంభించింది కొంతసేపు. పరవశించిపోయారు మైకంలో మైమరచిన- వీరికి తెలియదు-తమని రెండు జతల కళ్లు చూస్తున్నాయనీ, రెండు జతల చెవులు వింటున్నాయనీ. సుఖ స్వర్గాల అంచులనుంచి..శృంగారలోకపు హద్దుల నుంచి..వారు బయటికి వచ్చేసరికి ఆనందిమిచ్చిన అలసట. తీయని నీరసం...ఒకరినొకరు కృతజ్ఞతగా చూసుకుంటూ అలాగే ఉండిపోయారు కౌగిలిలో.

''చాలా అసిలిపోయినట్లున్నావు. వెళ్లి-వేడిగా టీ తాగుతావా?'' అడిగాడతను ఆప్యాయంగా.

''స్నానం చేయకుండానా!'' అందామె లేచి చీరకట్టుకుంటూ.

''స్నానమంటే సముద్రానికే వెళ్లాలి. కొండ దిగితే సముద్రమే. టీ తాగితే శక్తీ, ఉత్సాహమూ వస్తాయి'' అన్నాడతనామెను ముద్దుపెట్టుకుంటూ. ఆమె ప్రేమగా విదిలించుకుంది. ఇద్దరూ బయటికి వచ్చారు.

ఒక మర్రి చెట్టుకింద-చెట్లు నరకగా మిగిలిన మానులు బల్లలుగా-అలాటి మొండి మొదళ్లే కుర్చీలుగా..ఓపెన్ క్యాంటీన్. ఎండలో కూడా అక్కడ చల్లగా ఉంది.

''టీ - పదిహేను రూపాయలా!'' గుండె బాదుకున్నంత పని చేసింది మాధవి.

''చాలా తక్కువ. ఇలాటి సమయంలో..యిలాటి చోట..యిలాటి టీ విలువని రూపాయలలోకి కుదించడం- టీని అవమానించడమే. ఆయాసం వొచ్చేలా శ్రమపడ్డాక వొంటికి తగిలే చల్లగాలి ఎంత హాయిగా ఉంటుంది! ఇంద్ర ధనుస్సు ఖరీదెంత? అలాగే ఈ టీ కూడా. అమృతం తాగినట్లే మనలోకి మళ్ళీ ఉత్సాహం ఉరకడం లేదూ?'' అని..రతి సుఖసారే...అంటూ పాటందుకోబోయాడు మాధవ్.

''ముందు-స్నానానికురుకుదాం'' అందామె. అతను విధిలేనట్లు కదిలాడు.

అటూ యిటూ చెట్లు. మధ్యనుంచి కాలిబాట. ఎటు చూసినా లతలూ తీగలూ సౌందర్యమూ. కాళ్ల కింద మెత్తని యిసుక. కొండ దిగువ సముద్రం. కనుచూపు మేర నీలి నీరు. సముద్రంలో తేలుతున్న తెప్పలూ, పడవలూ. సముద్రపుహోరులో కలిసి గాలిలో తేలివొస్తూ...వినీ వినపడకుండా మత్స్యకారుల మధుర రాగాలు-దూరంగా..ఆకాశం సముద్రాన్ని ముద్దుపెట్టుకుంటోంది. బీచిలో కూడా చెట్లూ, పొదలూ.

''ఎంత అద్భుతమయిన అందాలు!''

మాధవ్ ఆమె చేతిలో గిలిగింతలు పెడుతూ ''అందుకేగా యీ స్పాట్‌ని ఎన్నుకున్నది! నగరానికీ కాలుష్యానికీ రొదకీ దూరంగా..మనలాటి ప్రేమికులకి చాలా అనువుగానూ అందంగానూ ఉంటుందిక్కడ. ఎందుకో యివాళ అట్టే మంది రాలేదు. అదీ మన మంచికే. నీకు నచ్చితే నా జన్మధన్యమైనట్లే'' అన్నాడు.

మాటలలోనే వాళ్ళు తీరానికొచ్చేశారు.


ఎండగానే ఉన్నా-చల్లగా గాలి వీస్తూండడంతో ఎంతో సుఖంగా అనిపిస్తూంది.

''అయ్యో ఇలా అని తెలియక నేను బికినీ కాని మరో జత కాని తెచ్చుకోలేదు'' సముద్రాన్ని చూస్తూ- పొరపాటు చేసినట్లు అంది మాధవి.

''మరీ మంచిది. అచ్చంగా మత్స్య సుందరివై జలకాలాడొచ్చు. అదికాక-తల్లి గర్భమందు, తా బుట్టినప్పుడు, మొదలుబట్టలేదు, తుదను లేదు, నడుమ బట్ట కట్ట నగుబాటు కాదయా అని వేమన అననే అన్నాడు. అటూ యిటూ కనుచూపు దూరంలో

## భవిష్యదర్శనం

**ఇల్లు తమకిష్టమైన ప్లేస్‌లో, ఇష్టమైన దిక్కులో ఉంటే మానసికంగా ఎంతో ప్రశాంతత చోటుచేసుకుంటుంది. 'ధూమ్' భామ రిమీసేన్ ఇప్పుడు అలాగే అంటోంది. ఈమధ్యే ఓ ఫ్లాట్ కొనుక్కుని ఓ ఇంటిదైన ఈ భామ ఇప్పుడు కొత్త ఇంటిలో తన భవిష్యత్తు బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తోంది. తెలుగులో 'అందరివాడు'లో కూడా నటించిన రిమీసేన్ తీసుకున్న ఫ్లాట్ రాంగోపాల్‌వర్మ కార్పొరేషన్ ఆఫీసుకి ఎదురుగా ఉందిట. ఎప్పుడైనా వర్మ పిలవకపోతాడా, మంచి ఆఫర్ ఇవ్వకపోతాడా అని ఎదురుచూస్తోంది.**



ఎవరూ లేనట్లే ఉంది, నేను తప్ప. వేగంగా వస్త్రాలు విసిరేసి, గబుక్కున నీటిలోకి ఉరికేశావో-ఆపైన నీళ్లే నీకు చీరా, బికినీ సర్వమూ. నీతో పాటు నేనెలాగూ ఉంటాను. తరవాత సంగతి నేను చూసుకుంటాను. నో ఫియర్, అయామ్ హియర్. నీతో సమానత్వం పాటిస్తాను.''

''రాలుగాయీ, రణపెంకీ!'' తియ్యగా మందలించింది.

## ఆనందానుభూతి

**'తిండి రుచెరగదు ఆకలి సుఖమెరుగదు' అన్నట్టుగా ఆఫర్లు లేకపోయినా హాయిగా తినగలగడం కూడా అదృష్టమే కదా! మనసులో ఏదైనా దిగులు ఉంటే ముద్ద దిగదు. ఇప్పుడు ప్రియాంకాచోప్రాకి సినిమాలు తక్కువైనా రెస్టారెంట్స్‌లో కూర్చుని, తమకిష్టమైన ఫుడ్‌ని ఆరగిస్తూ లైఫ్‌ని ఎంజాయ్ చేస్తోంది. హర్మన్ బవేజాతో కలిసి ఈమె ఇటీవల ఓ రెస్టారెంట్‌లో కన్పించిందిట. కళ్లలో ఏదో తెలియని కాంతి ఆమెకి కొత్త అందాన్నిచ్చిందంటున్నారు. ఇంత హేపీగా ఉన్న ప్రియాంకాచోప్రా రెండు మూడు సినిమా ఆఫర్లు వస్తే ఎంత బావుండునో అనుకుంటోంది.**

పైన-బంగారు బంతిలా సూర్యుడు, కింద- వెండిరజనులా యిసుక. ఆకాశంలో ఆబ్‌స్ట్రాక్ట్ ఆర్ట్‌లా మేఘాలు. ఎదురుగా నీలమణిలా సముద్రం. రారమ్మని ఆహ్వానిస్తున్న అలలు.

కవులనీ, ప్రేమికులనీ మరింత పిచ్చివాళ్లని చేసి వొదిలే సముద్రం. చూస్తూ వివశురాలయిందామె. కొంచెం తేరుకునేసరికి నీళ్లలో వుంది మాధవ్ చేతులలో. వొంటి మీద నూలుపోగుకి బదులు అతని చేతులూ, వేళ్లూ, నీటి వొడ్డున తమ బట్టల కుప్పలు. జలకన్య ఐపోయింది. సముద్రలో ఆటలు, జలకోలాటలు. ఈతలు..కేరింతలు..తుళ్లింతలు..జలక్రీడలు..ప్రేమక్రీడలు.

ఎప్పటికో వొడ్డెక్కారు. అలసిపోయి సూర్యుడున్నాడు కానీ ఎండలో వేడి లేదు. నీటి చల్లదనం నుంచి ఎండ వెచ్చదనంలోకి వొచ్చేసరికి చిత్రంగా ఉంది. మాధవి తడిబట్టలతో ఉంది. అతను పద్మాసనం వేసుకుని కూర్చున్నాడు యిసకలో.

''స్వామివారిలా కూర్చున్నావ్!''

''నేను స్వామినే. ప్రేమానంద స్వామిని టూకీగా-ప్రేమస్వామి. ప్రేమే దైవం, ప్రేమే సత్యం, ప్రేమే నా జపమూ, తపమూ- ప్రేమతత్వం వివరించడమూ ప్రేమోపవేశం చెయ్యడమూ నా కార్యకలాపాలు'' అంటూ కుడి చేతితో ప్రేమ ముద్ర పట్టి- ప్రేమాయనమః..ఓం.. ప్రేమాయనమః'' అన్నాడు మంత్రం చదువుతున్నట్లు కళ్లు మూసుకుని.

సరిగ్గా అప్పుడు...అతను కూర్చున్న పాద వెనక నుంచి..ఒక యువతీ, ఒక యువకుడు పరుగు పరుగున వచ్చి-వాళ్లిద్దరికీ నమస్కరించి, ''మీరిద్దరూ మమ్మల్నిద్దర్నీ కొంచెం క్షమించాలి'' అన్నారు. మాధవీ, మాధవ్‌లు తెల్లబోయి-

''అసలు మీరెవరు? మేమెందుకు క్షమించాలి?'' అని- ధ్వని, ప్రతిధ్వనిలా అడిగారు.



''అసలు నేను..అదే.. నా పేరు శశాంక్. ఈమె పేరు శశిరేఖ. మేం ప్రేమించుకున్నాం'' అన్నాడా యువకుడు కొంచెం స్థిమిత పడుతూ.

''మంచిపనే చేశారు. ఐతే-మేమెందుకూ క్షమించడం? ప్రేమ నేరం కాదు'' అని మాధవ్ యింకా ఏదో అనబోతూంటే- శశాంక్ అతన్ని కట్ చేస్తూ-

''హు. ఇలా కాదు. విషయమంతా ఒక క్రమంలో చెప్పాలి'' అన్నాడు శశాంక్ శశిరేఖని చూస్తూ అనుమతి అడుగుతున్నట్లు..ఆమె అంగీకారంగా తలూపింది. అతను ఫ్లాష్ బ్యాక్‌లోకి వెళ్లిపోతున్నట్లు కళ్లు మూసుకున్నాడు.

★ ★ ★

''శశాంక్! అటు చూడు..వాళ్లు..''

''వీళ్లల్లో ఆశ్చర్యపోడానికేముంది? కాకపోతే కొంచెం వయసు ముదిరిన వాళ్లు. ప్రేమకి అప్పర్ ఏజ్ లిమిటుండదని నిరూపిస్తున్నారంతే'' శశిరేఖ మాటలని తేలికగా తీసుకున్నాడతను.

''అదికాదు ఆవిడ-మ్యారీడ్. ఆవిడ మెడలో మంగళసూత్రం స్పష్టంగా చూశాను''

''ఐతే ఏంటటా?''

''అతనావిడ భర్త అయి ఉంటాడు. పెళ్లి ఒక్కరికి జరగదుగా? అలా ఐతే చాలా సమస్యలుండకపోయేవి'' అంది శశిరేఖ.

''అతనావిడ భర్త అయి ఉండరు. ఎందుకంటే భార్యాభర్తలు ఎంత చక్కగా అయినా సంసారం చెయ్యగలరేమోకానీ కొంచెం కూడా ప్రేమించుకోలేరు.''

''అలా ఎందుకనుకోవాలి? పెళ్లి చేసుకుని కూడా ప్రేమించుకోవొచ్చుగా?''

''శశీ! అలా బుంగమూతి పెట్టకు. ముందూ వెనకా చూడకుండా ముద్దెట్టుకోవాలనిపిస్తుంది'' అని ముద్దుపెట్టుకుని ''ప్రేమా పెళ్లి ఉత్తర దక్షిణ ధృవాలని నేను కాదు, ఎందరో రచయితలూ మహానుభావులూ సెలవిచ్చారు. యధాతథంగా కాకపోయినా కొంత మేరకు చెబుతాను విను. ప్రేమ-పెళ్లితో అంతమౌతుంది. ప్రేమ దీప కళిక-పెళ్ళి పెనుగాలి. ప్రేమ కావ్యానికి ది ఎండ్-పెళ్లి. ప్రేమ వాక్యమైతే, పెళ్లి ఫుల్ స్టాప్, కళ్యాణ మంటపంలో పెళ్లి పీటలు పరుచుకోగానే ప్రేమ కిటికీ లోంచి తుర్రున ఎగిరిపోతుంది. ప్రేమా, పెళ్లి ఒకే ఒరలో యిమడని రెండు

కత్తులు. లేదా ఒకే దండలో పొసగని రెండు పువ్వులు''

శశిరేఖ నిర్ఘాంతపోయింది. ''శశాంక్! ఇందుకేనా ఎప్పటికప్పుడు మన పెళ్లి వాయిదా వేస్తున్నావ్?''

''ఔను. నాకు ప్రేమంటే గౌరవం. ఎందుకంటే నీకు దాని విలువ తెలుసు. వీలయినన్నాళ్లూ ప్రేమని కాపాడుకోవాలి. పెళ్లిదేముంది? ఎప్పుడైనా చేసుకోవచ్చు. ప్రేమ నుంచి పెళ్లికి వెళ్లొచ్చుకాని పెళ్లి నుంచి ప్రేమకి రాలేం. పెళ్లనేది- పాయింటాఫ్ నో రిటర్న్. పెళ్లనేది గాలి వానలో పూరి పాకలాటిది. లోపలున్న వాళ్లు బయటకు రావాలనీ, బయటున్న వాళ్లు లోపలికి పోవాలని గింజుకుంటారు- అని మరో రచయిత్రి చెప్పారు.''

''అంటే.. పెళ్లయితే.. ప్రేమికులుగా ఉండలేమనా నీ భయమూ, బాధా? అందుకేనా ప్రేమే తప్ప పెళ్లి వొద్దంటావ్?'' అడిగింది శశిరేఖ.

''ఊ..కాని..నాకు నీ ప్రేమ ఎప్పటికీ కావాలి శశీ! ఐ లవ్ యూ మోర్ దాన్ మై లైఫ్''

''వాళ్లు భార్యాభర్తలే ఐనా ఎంత ప్రేమగా ఉంటున్నారో నువ్వే చూశావుగా?''


''వాళ్లు భార్యాభర్తలయి ఉండరు. వివాహేతర ప్రేమేమో అని నా అనుమానం. ఐనా శశీ! పెళ్లికోసం ఎందుకంత పట్టుదల నీకు? నా మీద నమ్మకం లేదా? నా ప్రేమ మీద అనుమానమా?''

''నేను స్త్రీని కదా. సృష్టిని సాగించవలసిన బాధ్యత నేను నిర్వర్తించాలి. నీకు మాత్రం తండ్రి అవాలని కోరికుండకుండా ఉంటుందా? స్త్రీగా నేను కోరుకునే భద్రతా, స్థిరత్వమూ వివాహంతోనే లభిస్తాయి. మన సమాజంలో ప్రేమకి లేని ఎన్నో సదుపాయాలూ, అనుమతీ పెళ్లికే ఉంటాయి. నేను అమ్మనవాలంటే అర్ధాంగినవాలి.''

''తల్లికావడానికీ పెళ్లికీ సంబంధం లేదు నిజానికి. భద్రత అనేది భావన మాత్రమే. శశీ! ప్రేమలో ఉండే మాధుర్యం, థ్రిల్ వంటివి పెళ్లిలో ఉండవు. పెళ్లంటే- బలవంతపు బంధం. పొసెసివ్‌నెస్. ప్రేమ- మనిషిలో చైతన్యాన్ని నిలిపి ఉంచితే, పెళ్లి స్తబ్దతని కలిగిస్తుంది. ప్రేమలో కోల్పోయేదీ, పెళ్లిలో అదనంగా పొందేదీ ఏమీ లేదు'' అన్నాడు శశాంక్ సీరియస్‌గా ఆమెకి నచ్చ చెబుతున్నట్లు.

''కాని-నేను సమాజానికి వెరుస్తాను. ప్రేమలో అమ్మనయితే- సమాజం నన్ను నిందించి ఊరుకోదు. ఆ బిడ్డని ఇల్లీగల్ చైల్డ్ అంటుంది- అసహ్యంగానూ, నిర్దాక్షిణ్యంగానూ. అది నేను భరించలేను.

ఆ జంట- భార్యాభర్తలే అనీ అయినా ప్రేమగా ఉండగలుగుతున్నారనీ నేనన్నాను. నువ్వేమో వీళ్లు ప్రేమగా ఉంటున్నారు కనక





భార్యాభర్తలయి ఉండరన్నావు. సరే. మనం ఒక పందెం వేసుకుందాం. వీళ్లు ప్రేమించి పెళ్లి చేసుకున్న వారయినా.. పెళ్లి చేసుకున్నాక ప్రేమించుకుంటున్నవారైనా- మనమూ పెళ్లి చేసుకుందాం. అలాగ వాళ్లు భార్యాభర్తలుకాక వీరిది వివాహేతర ప్రేమయితే నేనిక పెళ్లి ఊసెత్తను. నిన్ను బాధించను. ఏం పందానికి అంగీకరించినట్లేనా?''

''ఊ..'' గొణిగాడతను తప్పనిసరయి అంగీకరిస్తున్నట్లు.

★ ★ ★

మాధవీ మాధవ్‌లకి ఆ జంట కథ అర్థమైపోయింది. వాళ్లు తమని క్షమించమన్నదెందుకో, తమ నుంచి ఏం ఆశిస్తున్నారో కూడా అర్థమైపోయింది. మాధవ్‌ని ఉండమని తానే చెప్పసాగింది మాధవి.

''ఎనిమిదేళ్ల కిందట మేమెదుర్కొన్న పరిస్థితే యిప్పుడు మీరెదుర్కొంటున్నారు. అప్పటికే మేము ప్రేమలో నిండా మునిగిపోయాం. పెద్దవాళ్ల నుంచీ, సమాజం నుంచి మా మీద వొత్తిడి పెరిగిపోయింది. 'పెళ్లి చేసుకోండి లేదా నోరు మూసుకుని ఉండండి. అంతేకాని ప్రేమలూ దోమలూ చెల్లవు' అది వాళ్ల మాటల సారాంశం. మా యిద్దరికీ కూడా ప్రేమలోనే తప్ప పెళ్లిలో విశ్వాసం లేదు. అయినా సమాజం కోసం పెళ్లికి తలవంచక తప్పక- పెళ్లయ్యాక కూడా ప్రేమికులుగా ఉండాలని నిర్ణయించుకుని- పెళ్లి పీటలెక్కే ముందే- ప్రేమ దేవత ముందు ఒక ప్రేమ ప్రమాణ పత్రం రాసుకున్నాం వైవాహిక జీవితంలో కూడా ప్రేమని నిలుపుకుంటూ సాగించుకుందుకు.




మనసుంటే మార్గముండకపోదు.

ప్రతి నెలా..ఒకరోజు..వ్రతం కంటే కూడా చాలా శ్రద్ధగా ప్రేమరోజు చేసుకుంటాం. ఆ రోజుకి యిద్దరిలోనూ తహతహ పెరగాలని, వారం ముందునుంచీ ఒకరికొకరరం వీలయినంత దూరంగా ఉంటూ విరహం కల్పించుకుంటాం. ఆ రోజు కోసం ఎన్నో స్వీట్ నథింగ్స్ పోగుచేసుకుని దాచి ఉంచుతాం. ఆ రోజు మేము కొత్తగా కనిపించేందుకు డ్రెస్‌లు విడిగా ఉంచుకుంటాం. ప్రేమదినం ముందు రోజు మాధవ్ ఎక్కడి నుంచో టెలిఫోన్ చేసి ఎంతో ప్రేమగా అర్థిస్తూ..''మధూ! ప్లీజ్..రేపు..'' అంటూ ఎక్కడ ఎన్ని గంటలకు ఎలా కలుసుకుందామో చెప్పి ''తప్పకుండా వస్తావు కదూ'' అని ప్రార్థిస్తాడు. నేను సిగ్గుగా భయంగా ''అలాగే'' అంటాను. మర్నాడు- కలుసుకుంటాం. తరువాత మేము ప్రేమికుల్లా ఉండగలిగామో లేదో మీరే చూశారు''

''పర్‌ఫెక్ట్ లవర్స్‌లా ప్రవర్తించారు. సందేహం లేదు. అందుకే మీది ఎక్స్‌ట్రా మారిటల్ లవ్వేమో అనుకున్నాను'' అన్నాడు శశాంక్.

''ముద్దులూ కౌగలింతలూ దొంగలించడం.. ప్రేమ మాటలు, ప్రేమాటలు.. సరిగంగ స్నానాలు, సౌందర్యారాధన... ఓహ్! అచ్చం ప్రేమికుల్లాగే విహరించారు''

''మీ అభినందనలకి కృతజ్ఞతలు. రాత్రి ఏ హోటలు రూములోనో మళ్లీ ఫస్ట్‌నైట్‌ని వెనక్కి తెచ్చుకుంటాం. తెల్లవారాక ఎవరి మట్టుకు వారు యింటికి పోతాం. లవ్ డే నాడు మేము ఫ్రెషర్స్‌లా ప్రేమికుల్లాగే ఉంటాం. మా పెళ్లయి ఎనిమిదేళ్లు. మాకు మూడేళ్ల పాప. పాపకాదు, పిడుగే. దాన్ని తీసుకొస్తే మమ్మల్ని కొంచెమైనా ప్రేమించుకోనివ్వదని క్రెచ్‌లో ఉంచి వచ్చాను.''

''అంటే... ప్రేమ, పెళ్లి కలిసి ఉండగలవంటారు'' అన్నాడు శశాంక్.

''అనడమేమిటి? ప్రత్యక్షంగా చూబిస్తూంటే'' అంది శశిరేఖ- పందెం గెలిచిన ఆనందంలో.

''సరే. మాధవ్‌జీ! నా ప్రేయసి ముందు నేనే ఓడిపోయాను తియ్యగా. తొందరలోనే మేము లవ్ మారేజ్ చేసుకుంటాం. మా తొలి ఆహ్వాన పత్రిక మీకే. తప్పకుండా రండి''

''అలాగే. ముందుగా మా అభినందనలూ, శుభాకాంక్షలు అందుకోండి''

''థాంక్యూ''

చీకటి పడబోతూంది. చందమామ వచ్చేశాడు.

నలుగురూ బయలుదేరారు.

☆